www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 02, ఆగస్ట్ 2024 పేజీలు: 04

## అయ్యా ఈఓ సార్..

### ఆ ఆలయంలో అంతా మీ ఇష్టమేనా?



# అవమానించారంటూ బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల దుష్ప్రచారం

## ధ్వజమెత్తిన కాంగ్రెస్ మహిళా ఎమ్మెల్యేలు



- అప్పుడే మరిచావా చేవెళ్ల చెల్లమ్మా..
- కాంగ్రెస్ పార్టీ నీకేం తక్కువ చేసింది?
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్ బ్యూరో)–జూలై 31:

శాసన సభలో సీఎం రేవంత్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేలపై చేసిన విమర్శలపై బీఆర్ఎస్ రాజకీయ రాద్ధాంతం చేసి లబ్ధి పొందాలని చూస్తుందని కాంగ్రెస్ మహిళా ఎమ్మెల్యేలు హనుమండ్ల యశస్వినిరెడ్డి,పర్ణిక, రాగమయిలు విమర్శించారు. సభా వాయిదా అనంతరం వారు మాట్లాడుతూ సభలో మా పార్టీ నుంచి కూడా ఇద్దరు మహిళా మంత్రులు మేం ఎమ్మెల్యేలుగా ఉన్నామని, సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసి బీఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డిని, సునితా లక్ష్మారెడ్డిని అవమానిస్తు ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదన్నారు. కాని సభను ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు, రాజకీయ రాద్ధంతం చేసేందుకే సబితా, సునీత, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ మహిళా మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు మా వంటి కొత్త మహిళా ఎమ్మెల్యేలకు ఆదర్శంగా ఉండాలన్నారు. నిజానికి సబిత,

మిగతా 2లో..

# మున్సిపల్ చైర్మన్‌పై అసంతృప్తి

## టెండర్ల నిర్వహణలో ఎమ్మెల్యే పేరు చెప్పి నిబంధనలకు తూట్లు..



- నివ్వెరపోతున్న అధికార పార్టీ కౌన్సిలర్లు, అధికారులు..
- అనుచరులకే అన్ని కట్టబెట్టే యత్నాలు..

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్ జి.శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి)–జూలై 31:

వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్‌పై అసంతృప్తి సెగలు ఎగిసిపడుతున్నాయి. చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన 4నెలల్లోనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుండ డంతో అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు, నాయకులు కలిసి పని చేసేందుకు అయిష్టత చూపుతున్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి అనుక్షణం పాలన పారదర్శకంగా వ్యవహరించాలని చెబుతున్నా పట్టనట్లుగా

మిగతా 2లో..



## అవమానించారంటూ బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల దుష్ప్రచారం

(మొదటిపేజీ తరువాయి..)

సునితలను కాంగ్రెస్ పార్టీనే, మంత్రులుగా చేసిందని, చేవెళ్ల చెల్లెమ్మ అంటూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎంతో గౌరవించారన్నారు. మొన్న మా మహిళా మంత్రి సీతక్కను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అవమానించేలా మాట్లాడితే మేం దాన్ని సభా వాగ్వివాదంలో భాగంగానే చూశామే తప్పా రాజకీయం చేయలేదన్నారు. గత పది సంవత్సరాలు అధికారం సాగించిన కాలంలో బీఆర్ఎస్ నేతలు మహిళల పట్ల అనుసరించిన వైఖరి అందరికి తెలిసిందేనన్నారు.




## తల్లిపాలే బిడ్డకు అమృతం

- ఎంపిడిఓ వేణుమాధవ్

పెద్దవంగర, ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు-ఆగస్టు 01:

తల్లిపాలే బిడ్డకు అమృతం వంటిదాని ఎంపిడిఓ వేణు మాధవ్,ఏసిడిపిఓ ఇందిరమ్మ అన్నారు.గురువారం మండ ల కేంద్రంలోని నాల్గవ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గోని మాట్లాడారు. సేంద్రీయ పద్ధతుల ద్వారా కూరగాయలను ఆకుకూరల ను పెరటి తోటలను పెంచి మంచి ఆహారాన్ని తీసుకో వాలని సూచించారు.తల్లిపాలే బిడ్డకు అమృతం వంటిదని తెలియజేశారు.ముర్రుపాల ఆవశ్యకత గురించి వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి తల్లులకు వివరించా రు. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే కొన సాగించాలని, ఆరు నెలలు నిండిన తర్వాతే అనుబంధ ఆహారము శిశువుకు అందించాలని తల్లులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సత్యనారా యణ, ఉపాధ్యాయులు రంజిత్,రవికుమార్,ఐసిడిఎస్ సూ పర్వై జర్ కవిత, శోభ, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ అశోక్, అంగన్వాడీ టీచర్ మంజుల,రేణుక గర్భిణీలు బా లింతలు తల్లులు అంగన్వాడి ఆయా ఐలమ్మ పాల్గొన్నారు.



## గంజాయి సాగు, రవాణా చేసినా కఠిన చర్యలు: ఎస్ఐ వెంకటరెడ్డి, సీఐ కంగ్టి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి, సిర్గాపూర్-ఆగస్టు1: సిర్గాపూ ర్ మండలంలో వాసర్ చెంద్రనాయక్ తండా బిద్యానా యక్ తండా, సూర్య నాయక్ తండా, మున్య నాయక్ తండాలో పత్తి చేను, సోయా చెనులను ఆకస్మికంగా తనికి చేయడం జరిగింది. ఎవరైనా గంజాయి సాగు చెస్తే కేసు నమోదు చేసి జైల్‌కు పంపించడం జరుగుతోంది ప్రభు త్వం నుండి వచ్చే అనీ పథకాలు కూడా కట్ చేయబడును రైతు బంధు, కరెంట్, బీమా అన్ని నిలిపివేయబడును.అదే విధంగా రవాణా చేసిన జైల్‌కు వెళ్తారు. కొత్త చట్టం ప్రకారం ఆస్తులను కూడా గవర్నమెంట్ అటాచ్ చేస్తుంది. ఎవరన్నా సాగు చేసిన పోలీస్ వారికి తెలియజేయాలి వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచబడును.

# మునిసిపల్ చైర్మన్‌పై అసంతృప్తి

(మొదటిపేజీ తరువాయి..)

యిస్టారీతిగా వ్యవహరిస్తుండడంతో గత కొన్ని రోజులుగా మునిసిపాలిటీలో అయోమయం నెలకొంది. గత జూలై 10వ, తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు చికెన్ వ్యర్థాల టెండర్లకు మునిసిపాలిటీ ఆహ్వానించింది. అదే సమయంలో ఆఖరి రోజు ఉదయాన్నే ఓ కౌన్సిలర్ తన అనుచరులు టెండర్ లో పాల్గొంటారని టెండర్ ఫామ్ ఇవ్వాలని చైర్మన్ పుట్టపాకల మహేష్ ను అడగడంతో టెండర్ ఫామ్ ఇచ్చేందుకు ఆయన విముఖత చూపడంతో పాటుగా ఎమ్మెల్యే మెగా రెడ్డి టెండర్ ఫామ్ లు ఇవ్వద్దని చెప్పాడని అసత్య ప్రచారానికి ఒడిగట్టి అదే ప్రచారాన్ని అధికారులతో సైతం బలంగా చెప్పించారు. ఈ క్రమంలో కొందరు కౌన్సిలర్లు ఎమ్మెల్యే టెండర్ ఫామ్ ఇవ్వొద్దని చెప్పాడా? అని కమిషనర్ పూర్ణచందర్ ను గట్టిగా నిలదీయడంతో చైర్మన్ అబద్ధం చెప్పమన్నందుకే చెప్పానని అంగీకరించినట్లు తెలిసింది. ఈ ఒక్క సంఘటనతో చైర్మన్ పై పెరుగుతున్న అసమ్మతికి, అసంతృప్తికి అద్దం పడుతోంది. కౌన్సిల్ సమావేశ నిర్వహణలోనూ ఎవరితో చర్చించకుండా తనకు తానే తేదీలు ఖరారు చేయడం ఇష్టానుసారంగా వాయిదాలు వేయడం కౌన్సిలర్లను, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణను విస్మయానికి గురి చేస్తోంది.





తనకు కాసులు అందించేందుకు మధ్యవర్తిత్వం కుదుర్చే అనుచరుల కోసం టెండర్ల నిర్వహణలోనూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో భాగంగానే పాత్రికేయులకు, పాలకవర్గ సభ్యులెవరికి సమాచారం ఇవ్వకుండా లోలోపల జంతువధశాల టెండర్ ను నిర్వహించి ఉదయం నిర్వహించిన టెండర్ ను సాయంత్రానికే రద్దు చేశామని ప్రకటించారు. తనకు కావాల్సిన అనుచరుడికి టెండర్ పాట కాస్త పెరిగినందుకు ఈ తతంగం నడిపించినట్లు తెలుస్తోంది.

### ఎమ్మెల్యే నుండి కౌన్సిలర్ల వరకు అసంతృప్తే?

చైర్మన్ పుట్టపాగల మహేష్ పై కౌన్సిలర్ల నుండి మొదలుకొని పార్టీ నాయకులు, ఎమ్మెల్యే వరకు అసంతృప్తి రాజుకుటోంది. చైర్మన్ వైఖరి పట్ల పలు సందర్భాల్లో వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ బాహాటంగానే తూర్పారబట్టినట్లు కాంగ్రెస్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీ ఫ్లెక్సీలను సైతం తొలగించేందుకు సమయం ఇవ్వాలని పురపాలక సిబ్బందిని కోరితే ఆ సిబ్బందిని సైతం తన పార్టీ నాయకులకు సమాచారం చేరవేస్తున్నారని అక్కసుతో విధులు మార్చినట్లు తెలుస్తోంది. ఇలా చైర్మన్ వ్యవహారాలన్నీ ఒక్కొక్కటిగా ఎమ్మెల్యే మేఘ రెడ్డి దృష్టికి చేరడంతో చైర్మన్ పై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైనా అప్పటి రాజకీయ పరిణామాలతోనే చైర్మన్ ను చేయాల్సి వచ్చిందని ఇంతలా అసంతృప్తి, ఆసందర్భరీతిలో వ్యవహరిస్తాడని ఊహించలేదని ఎమ్మెల్యే మెగా రెడ్డి అంతర్మదనం చెందినట్లు తెలిసింది.



## మహిళ ఎమ్మెల్యేను నిండు అసెంబ్లీలో అవమానపరిచిన వ్యాఖ్యలన్నీ వెనక్కి తీసుకోవాలి: బీఆర్ఎస్

పెద్ద వంగర, ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు-ఆగస్ట్ 01:

నిన్న తెలంగాణ అసెంబ్లీలో బి ఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు అసభ్యంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య లిజెడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయిసుధీర్ అన్నారు. ఈరోజు గౌరవ శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారు రాష్ట్రం మాజీ మంత్రివర్యులు గారి ఆదేశాల మేరకు పెద్దవంగర ఎక్స్ రోడ్ దగ్గర సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం దగ్ధం చేయడం జరిగింది సీఎం అవగాహన లేని మాటలు మాట్లాడడం వారి తెలివి తక్కువ తనానికి నిదర్శనం అని తెలిపారు బిఆర్ఎస్ మండలం మహిళా,, కార్యవర్గంలో ఆధ్వర్యంలో రాస్తారోకో చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బీఆర్ఎస్ మహిళా మండలి అధ్యక్షురాలు బొమ్మినేని రజిత, మాజీ వార్డు సభ్యులు చిలక రజిత, మాజీ పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వెనుక దాసుల రామ చంద్రయ్య శర్మ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, ఉపాధ్యక్షులు కనుకుంట్ల వెంకన్న, బిఆర్ఎస్ నాయకులు శ్రీరామ్ సుధీర్ గ్రామ పార్టీ ఇంచార్జ్ రాసాల సమ్మయ్య, మండల యూత్ అధ్యక్షులు కాసాని హరీష్, రామ పార్టీ అధ్యక్షులు ఆరుట్ల వెంకట్ రెడ్డి, ఆంబోతు సీతారాం నాయక్, కృష్ణమూర్తి, యూత్ నాయకులు చంద్ర బోస్, దేశెట్టి మహేష్, ధరావత్ నవీన, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు చిలుక బిక్షపతి, మాజీ సర్పంచ్ లు గుగు లోత్ పటేల్ నాయక్, జాటోత్ పూల్ సింగ్, అనపురం రవి, గద్దల వెంకన్న, రాయరాపు స్వామి, ఎదునూరి లక్ష్మయ్య, సతీష్ జాటోత్ చక్రునాయక్, నిమ్మల నివాస్ తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నికల హామీలు తక్షణమే అమలు చేయాలి

పెద్ద వంగర, ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు-ఆగస్టు 01:

సిపిఐ(యం ఎల్) మాస్ లైన్ లితొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలనీ సిపిఐ(యం ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ రోజు పెద్దవంగర మండల తహసీల్దార్ గారికి సిపిఐ(యం ఎల్) మాస్ లైన్ పెద్దవంగర మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వండం జరిగింది. ఈ సందర్భంగా తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ:- గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో అనేక మందికి రేషన్ కార్డులు ఇవ్వలేదు. రేషన్ కార్డులు లేకపోవడంతో రేషన్ అందకపోవడం లేదా ఆరోగ్య శ్రీ, వైద్యానికి, నేడు రుణమాపికి, ఉచిత కరెంట్ లాంటి సంక్షేమ పథకాలు అందక చాలా మంది ప్రజలు ఇబంధులకు గురి అవుతున్నారు. ఇండ్లు లేని వారికి తక్షణమే ఇండ్లు మంజూరు చేస్తూ, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు ఇవ్వాలి. కొత్త పెన్షడ్లు వెంటనే పరిశీలించి ఇవ్వాలనారు. తొర్రూరు సంయుక్త మండలాల కార్యదర్శి చింత నవీన్ మాట్లాడుతూ.. దరణి సమస్యలను తక్షణమే పూర్తిగా పరిష్కరించి వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన 12000/-రూ..లు ఆసరా పథకాని వెంటనే అమలు చేయాలనీ,నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గద్దల వెంకటన్న, ఈధురి బిక్షం, మణికంఠ, రమేష్ , మధు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అవసరం

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)ఆగస్టు 01

సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అవసరమని తొర్రూరు ఎస్సై కూచిపూడి జగదీష్ అన్నారు. మెగా పవర్ యువసేన వ్యవస్థాపకుడు నడిగడ్డ యాదగిరి ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని శివయాద్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, విద్యాసామాగ్రి పంపిణీ చేశారు.

శివయాద్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు నడిగడ్డ శైలజ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్సై మాట్లాడారు.

ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.... సమాజాన్ని సన్మార్గంలో నడపడంలో స్వచ్ఛంద సంస్థల కృషి ఎనలేనిదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పన, విద్యార్థుల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు పాటుపడటం ప్రశంసనీయమన్నారు. శివ యాద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు సమాజ పురోగతికి దోహదపడతాయన్నారు. తొర్రూరు వాసి నడిగడ్డ యాదగిరి సామాజిక, కళారంగాల్లో విశేష కృషి చేశారని, ఆయన ఆశయ సాధనకు అంకితమవ్వాలని సూచించారు.





## బైక్ దొంగతనం కేసులో ఓ వ్యక్తిని రిమాండ్ తరలించిన తొర్రూర్ పోలీసులు



తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)ఆగస్టు 01

మండల పరిధిలోని అమ్మాపురం గ్రామానికి చెందిన బట్ట మేకల కృష్ణ తన యొక్క స్పెండర్ ప్లస్ బైకును ఇంటి ముందు పెట్టగా ఎవరో దొంగిలించుకుపోయారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా రెండు రోజుల్లో ప్రేకటనోజు సాయి కృష్ణ తండ్రి పేరు రాజా చారి కొడకండ్ల మండలానికి చెందిన రేగుల గ్రామ నివాసిగా గుర్తించి అతని వద్ద ఉన్న స్పెండర్ ప్లస్ బైక్ను స్వాధీనం చేసుకొని అతన్ని రిమాండ్ కు తరలించినట్లు తొర్రూర్ పోలీసులు తెలిపారు..

# వైద్యురాలిగా పేదలకు ఉచిత వైద్య సేవలు అందించాలి



**-నీట్ లో మెడిసిన్ సీటు సాధించడం అభినందనీయం**

**-జర్నలిస్ట్ మాధవరావు కుమార్తె ప్రణతి సింధేను సన్మానించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

చక్కటి విద్యా బోధనతో వైద్య విద్యను అభ్యసించి స్థానిక ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కోరారు. సీనియర్ జర్నలిస్ట్ మాధవరావు కుమార్తె ఈ ఏడాది నిర్వహించిన నీట్ పరీక్షల్లో 544 మార్కులతో ప్రతిభ కనబరిచి మెడిసిన్ లో సీటు సాధించడం అభినంద నీయమని అన్నారు.గురువారం నిరంజన్ రెడ్డి నివాసంలో ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువును కష్టంగా భావించకుండా ఇష్ట పడి చదివితే లక్ష్యాన్ని సులభంగా సాధించవచ్చని అన్నారు. పిల్లల అభిరుచికి తగిన విద్యను కొనసాగించడానికి తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. మెడిసిన్ అభ్యసించడంలో రాణించాలని, వైద్య వృత్తిలోకి ప్రవేశించి పేద ప్రజలకు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు వి. నర్సింహారెడ్డి, ఎండి.మునీరొద్దీన్, మాజీ మున్సిపల్ చైర్మెన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ , నందిమళ్ళ అశోక్ , నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు హేమంత్ ముదిరాజ్, సూర్య వంశం గిరి, జోహెబ్, చిట్యాల రాము, మంద రాము, రామస్వామి, నాగవరం రవి, తోట శ్రీను , వజ్రాల రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## పదో వార్డులో మొక్కలు పంపిణీ చేసిన కౌన్సిలర్ సాతాని లలిత శ్రీశైలం



ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్ ) ఆగస్టు :1

సదాశివపేట పట్టణంలోని పదో వార్డులో గురువారం నాడు కౌన్సిలర్ సాతాని లలిత శ్రీశైలం ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కలను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు అన్నట్టు ఎక్కడ చెట్లు ఉంటే అక్కడ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో అందరూ సుభిక్షంగా ఉంటారని చెట్ల వలన ఆక్సిజన్ వంటి గాలిని అందించి మంచిహా ఆరోగ్యం పొందొచ్చని ప్రతి ఒక్కరు తమ ఇండ్ల వద్ద మొక్కలు నాటి నాటిన మొక్కలను సంరక్షించాల న్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రజలు. పురపాలక సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంకేపల్లిలో బోనాల సందడి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( సదాశివపేట్ ) ఆగస్టు : 1







ఆషాఢ మాసం సందర్భంగా సదాశివపేట మండలంలోని ఎంకేపల్లి గ్రామంలో గురువారం నాడు మహిళలు బోనాల ఊరేగింపు నిర్వహించారు. మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాములు ముదిరాజు ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలందరూ బోనాలకు ముస్తాబు చేసి గ్రామంలో వీధివీధిన బోనాలను ఊరేగింపుగా మరియు పోతురాజుల విన్యాసాలతో గ్రామంలోని యువకులు నృత్యాలతో అంగరంగ వైభవంగా బోనాలను ఊరేగింపుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మాజీ వార్డు మెంబర్లు గ్రామంలోని మహిళలు పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**18 వ వార్డు కౌన్సిలర్ ఇలియా షరీఫ్**

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( సదాశివపేట్) ఆగస్ట్ : 1



సదాశివపేట పర్యావరణపరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని17.18. వార్డుల కౌన్సిలర్లు ఇలియా షరీఫ్. జున్నులు గురువారం నాడు ఇంటికి మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పచ్చని చెట్టు ప్రగతికిహామెట్టు అన్నట్టుగా ప్రతి ఒక్కరు తమ ఇళ్ల వద్ద మూడు మొక్కలు నాటి నాటిన మొక్కలను సంరక్షించినప్పుడే అవి చెట్లయి మంచి ఆక్సిజన్ వంటి గాలినిస్తాయని. అదేవిధంగా చెట్లు ఎక్కడ ఉంటే అక్కడ వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని వర్షాలు కురిస్తే పాడిపంటలతో రైతులు ప్రజలు సుభిక్షంగా ఉంటారని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన బీసీ సంఘం అధ్యక్షుడు ఎండి జావిద్. ఆర్ పి పద్మ. పురపాలక సంఘం సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## సోమవంశి క్షత్రియ సమాజ్ బోనాల ఊరేగింపు



ఫోకస్ న్యూస్ ప్రతినిధి( సదాశివపేట్ ) ఆగస్టు 1

సదాశివపేట పట్టణంలోని సోమ వంశి క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో గురువారం నాడు బోనాల ఉత్సవాలను సమాజం పెద్దలు బరాడి తిరుపతి. శివ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. వాయిద్యాలు పోతురాజు విన్యాసాలు శివసత్తుల పూనకాలు. యువకుల డీజే ఆటపాటలతో బోనాల ఊరేగింపును గాంధీ చౌక్ మీదగా గ్రామ దేవతలను దర్శించుకుంటూ దుర్గమ్మ మందిర్ చేరుకొని అమ్మవారికి నూతన వస్త్రాలు ఒడి బియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జిత్తూరి మల్లేశం. సురేష్ ,రవి ,నాగేందర్, పృథ్వీరాజ్ కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దుల అభివృద్ధికి సహకరించాలని

# సీఎం చంద్రబాబుకు వినతిపత్రం

**- మద్దిమడుగు వద్ద కృష్ణ నదిపై హై లెవెల్ వంతెన నిర్మాణం కోసం చూడాలి**

**- ఆంధ్ర సీఎం కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ చికుడు వంశీకృష్ణ**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 1:

ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గురువారం శ్రీశైలం దగ్గర డ్యాం గేట్ల దగ్గర జల హారతిలో పాల్గొని సీఎం చంద్రబాబు నాయుడుకు అచ్చంపేట నియోజకవర్గం లోని



అమ్రాబాద్ మండలంలో ఉన్న పలు సమస్యలపై వినతి పత్రం ఎమ్మెల్యే వంశీకృష్ణ అందించడం జరిగింది. అమ్రాబాద్ నల్లమల్ల అడవి ప్రాంతంలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి, అదేవిధంగా శ్రీశైల దేవస్థానంలో అమ్రాబాద్ మన్ననూర్ చెంచుపేట లకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, మద్దిమడుగు వద్ద ఉన్న కృష్ణానది పై హై లెవెల్ వంతెన నిర్మాణానికి సహకరించాలని వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆంధ్ర పదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు కు ఎమ్మెల్యే వంశీకృష్ణ అందజేయడం జరిగింది. ఆంధ్ర తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న అమ్రాబాద్ మండలానికి మీ సహాయ సహకారాలు అందిం చాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## నారాయణఖేడ్ మండల స్థాయిలో NAS ప్రైమరీ అవగాహన సదస్సు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( నారాయణఖేడ్ ) ఆగస్టు: 1

నారాయణఖేడ్ మండల స్థాయిలో 31-07-2024 నుండి 01-08-2024 వరకు %చీూూ% పై ప్రైమరీ తరగతుల వారికి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. మండల స్థాయి కాంప్లెక్స్ సమావేశాలలో ఉపాధ్యాయులకు సబ్జెక్టు వారీగా సామర్థ్యాలను పెంపొందించేందుకు తెలుగును చదవడం, తెలుగు రాయడం,ఇంగ్లీష్ చదవడం, ఇంగ్లీష్ రాయడం, గణిత శాస్త్రంలో కూడికలు, తీసివేతలు, గుణకారం, బాగాహారం తదితర సబ్జెక్టుల పైన సామర్థ్యాల గురించి ప్రైమరీ తరగతుల సబ్జెక్టులపై అవగాహన సదస్సును నిర్వహించారు. రెండు రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని %చీూూ% అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారి ఎంఈఓ విశ్వనాథం, మన్మధ కిషోర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, వివిధ గ్రామాల పాఠశాలల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పుండలిక్, యాదవ రెడ్డి, నర్సింలు, శోభ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## బాధితులకు సెల్ ఫోన్ లు అందజేత

**-రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వివిధ కారణాల చేత సెల్ ఫోన్ లు పోగొట్టుకున్న బాధితులకు సెల్ ఫోన్ లు అందజేసినట్లు రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ఏడాది వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 34 సెల్ ఫోన్ లు పోగొట్టుకున్న ఫిర్యాదులు రాగా సాంకేతిక పరిజ్ఞానంతో ట్రేస్ చేసి నాలుగు ఫోన్లను రికవరీ చేసినట్లు ఆయన తెలిపారు. సెల్ ఫోన్ లు రికవరీ చేసిన బాధితుల్లో అర్జునయ్య, బాలపీరు, జానయ్య, బాలరాజు లు ఉండగా వారిని గురువారం రూరల్ పోలీసు స్టేషన్ కు పిలిపించి ఫోన్ లు అందజేశామని ఆయన తెలిపారు. ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ లు, అమ్మడానికి వస్తే పూర్తి నిర్ధారణ చేసుకున్న తర్వాతనే కొనాలని మొబైల్ షాప్ నిర్వాహకులకు సూచించారు. మరిన్ని ఫోన్లను వెంటనే రికవరీ చేసి బాధితులకు అందజేస్తామని ఆయన తెలిపారు.

## దర్గా ఉత్సవాలకు హాజరుకావాలని

# మైనంపల్లికి ఆహ్వానం



**ప్రతి సంవత్సరం ఉర్సు వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నందుకు కమిటీ సభ్యులను మైనంపల్లి అభినందించారు**

ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ ఆగస్ట్ 01:

గత కొన్ని ఏళ్లుగా ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని హజ్రత్ సయ్యద్ నసిరుద్దీన్ షా, క్వాద్రి ఉర్సు వేడుకలను నిర్వహిస్తున్నామని, నిర్వాహకులు బబ్లు బాయ్ తెలిపారు. శుక్రవారం జరిగే హజ్రత్ సయ్యద్ నసిరుద్దీన్ షా, క్వాద్రి ఉర్సు ఉత్సవాలకు హాజరుకావాలని, మల్కాజ్ గిరి మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మైనపల్లి హనుమంత్ రావు కు, కమిటీ సభ్యులతో కలిసి బబ్లు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంత్ రావు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం ఉర్సు వేడుకలను ఘనంగా నిర్వహిస్తానందుకు తీర్వాకును ఆయన అభినందించారు. ఉర్సు వేడుకలకు హాజరవుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆనంద్ బాబు, ఇమ్రాన్ భాయ్, మున్ను, శాంసన్ బాయ్, అంజాద్ అలీ బాయ్, తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి అసెంబ్లీ ముట్టడి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్) ఆగస్టు : 1



రాష్ట్రంలో జరుగుతున్న అగత్యాలపై అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి గారిని మరియు భారతి నగర్ డివిజన్ అధ్యక్షుడు నంద రెడ్డి, జిల్లా కార్యదర్శి రజిని, శ్రీలక్ష్మి, పట్టణ జిల్లా రాష్ట్ర నాయకులు తదితరులను లిసంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి నివాసంలో హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు గీత రామచంద్రపురం డివిజన్ అధ్యక్షురాలు బసమ్మ మరియు కనకరాజు జి మల్లేష్ లక్ష్మణ్ గౌడ్ పెంట రెడ్డి జైపాల్ రెడ్డి రాంబాబు బీజేవైఎం భారతి నగర్ డివిజన్ అధ్యక్షులు శంకర్ రామచంద్రపురం బీజేవైఎం మాజీ అధ్యక్షుడు ప్రవీణ్ యాదవ్ రాజేశ్వరి శ్రీమతి భగవద్గీత షీలా శైలజ మరియు జిల్లా రాష్ట్ర మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దర్గా ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



**కుల మతాలకు అతీతంగా హజ్రత్ సయ్యద్ నసిరుద్దీన్ ఉత్సవాలు: ముద్ధం.**

ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ ఆగస్ట్ 01:



శుక్రవారం శనివారం రెండు రోజులు జరిగే హజ్రత్ సయ్యద్ నసిరుద్దీన్ షా, క్వాద్రి ఉర్సు ఉత్సవాలకు ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా, దర్గా చుట్టుపక్కల పరిసరాలన్నీ శుభ్రంగా ఉండే విధంగా జిహెచ్ఎంసి సిబ్బంది ఏర్పాట్లు చేశారని, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తెలిపారు. బుధవారం నాడు పోలీస్ డిపార్ట్మెంట్, జిహెచ్ఎంసి సిబ్బంది, స్థానిక నాయకులతో కలిసి ముద్దం నరసింహ యాదవ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ముద్ధం నరసింహ యాదవ్ మాట్లాడుతూ... కుల మతాలకు అతీతంగా ప్రజలు ఉర్సు ఉత్సవాల్లో పాల్గొంటారని, అదేవిధంగా ఈ యొక్క వేడుకలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలవకుండా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కర్రే జంగయ్య, బిఆర్ఎస్ పార్టీ 119వ డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్ బాయ్, బుర్రి యాదగిరి, మరియు దర్గా కమిటీ సభ్యులు బబ్లూ బాయ్, సుమేర్ బాయ్, అబీద్ బాయ్, సందని బాయ్, శాంసన్ బాయ్, తదితరులు పాల్గొన్నారు.